# కాంగ్రెస్‌ను బొందపెట్టాలి



ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు బొట్టుపెట్టి ఆహ్వానం పలుకుతున్న మహిళ

- అచ్చంపేటను ఆగం కానివ్వొద్దు
- దాడులకు భయపడను
- మళ్లీ ఎగిరేది గులాబీ జెండాయే
- బీఆర్ఎస్ అభ్యర్థి, విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు

అచ్చంపేట/బల్మూర్, నవంబర్ 15: అచ్చంపేటలో విష సంస్కృతికి జీవం పోస్తున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని హత్య రాజకీయాలకు పాల్పడుతున్న నీచుడు వంశీకృష్ణను రాజకీయంగా సమాధి చేసి అచ్చంపేటను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం బల్మూర్ మండలంలోని రాంనగర్ కాలనీ, గోపాల్‌నగర్ తాండ, సీతారామపురం, తోడేళ్లగడ్డ, తెల్జురిగుడిసెలు, రామాజీపల్లి, వీరంరామాజీపల్లి, బల్మూర్, అనంతవరం, నర్సాయపల్లి, అంబగిరి, మైలారం, చెంచుగూడెం, లక్ష్మీపల్లి, బిల్లకల్, వెంకటగిరి, బాణాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఎన్నికల ప్రచారం రాత్రి వరకు కొనసాగింది. గ్రామాల్లో మహిళలు గువ్వల బాలరాజుకు బొట్టుపెట్టి ఆశీర్వదించారు. కోలాటాలు, బతుకమ్మలతో నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సొంత బిడ్డ గ్రామాలకు వచ్చినట్లుగా భావించి సంబురపడి అక్కున చేర్చుకున్నారు. జై జీబీఆర్, జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఆలయాల్లో పూజలు చేశారు. గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఆదరణ లేక అయిదోసారి కూడా ఓడిపోతున్నని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే ఫ్రస్టేషన్‌కు గురై నాపై, నా సతీమణి అమలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. నేను వెల్టూర్‌లో ప్రచారం ముగించుకొని ఇంటికి వస్తుంటే రాత్రి పూట నా కారును అడ్డగించి చుట్టుముట్టి హత్య చేసేందుకు ప్రయత్నిస్తే మీ అందరి దయ వల్ల బతికి బయటపడ్డానని అన్నారు. వంశీకృష్ణనే తనవెంట రౌడీ మూకలను వెంట తీసుకొచ్చి ఆయనే నేరుగా రాళ్లతో దాడిచేసి కారును ధ్వంసం చేశాడని చెప్పారు. అడుగడుగునా నన్ను హతమార్చేందుకు టీములుగా ఏర్పడి రెక్కీలు నిర్వహిస్తూ వెంబడిస్తున్నారని ఆరోపించారు. వంశీకృష్ణ దాడులు, కుట్రలకు భయపడను అచ్చంపేట ప్రజల కోసం చావడానికైనా సిద్ధమేనని అన్నారు. హత్య రాజకీయాలతో ఎన్నికల్లో గెలువాలని ఎంతటికైనా దిగజారుతున్న వంశీకృష్ణ ఆగడాలను అచ్చంపేట ప్రజలు గమనించాలని కోరారు. దాడులు, హత్యల సంస్కృతి ఎప్పుడైనా అచ్చంపేటలో ఉన్నదా? ఒకసారి ఆలోచించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఒక్కసారి గెలిచిన పాపానికి అచ్చంపేటను ఆగం చేసిన విషయాన్ని అచ్చంపేట ప్రజలు గమనించాలని సూచించారు. వంశీకృష్ణ అధికారం కోసం ఎంతకైనా తెగిస్తాడని ఇలాంటి వారికి ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేట సాగునీటి ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వచ్చే ఏడాదిలోగా పనులు పూర్తి చేసి బల్మూర్ మండలానికి సాగునీరు తీసుకొచ్చి తీరుతానని హామీ ఇచ్చారు. అచ్చంపేటలో పాలిటెక్నిక్ గురుకుల కళాశాల, మహిళా డిగ్రీ గురుకుల కళాశాల, నర్సింగ్ కళాశాలను మంజూరు కోసం సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అచ్చంపేటలో మరోసారి ఎగిరేది గులాబీ జెండాయేనని, ప్రజలు కూడా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వెంటే ఉన్నారనడానికి మీరు చూపిస్తున్న ప్రేమాభిమానులు కారణమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఆయన వెంబడి ఎంపీపీ అరుణ, మాజీ ఎంపీపీ కర్ణాకర్ రావు, జెడ్పీటీసీ లక్ష్మీవెంకట్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సయ్యయాదవ్, ఎంపీటీసీ శ్రీను, మండల రైతు సమితి అధ్యక్షుడు బండపల్లి వెంకటయ్య, వైస్‌ఎంపీపీ నారాయణ, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు చుక్కారెడ్డి, శ్రీరాం నాయక్, గోపానాయక్, వెంకటయ్య, రుక్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సహదేవ్, ఆంజనేయులు, ధారాసింగ్, శ్రీనువాసులు, శివశంకర్, నాగయ్యతోపాటు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



బిజినేపల్లి : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయం

- సాగునీటి కోసం పాదయాత్ర చేశా..
- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవొద్దు
- 19న సీఎం సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినపల్లి, నవంబర్ 15 : సంబ్బండ వర్ణాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగసానిపల్లి, వసంతాపూర్, కారుకొండ, గౌరారం, గౌరారతండా, మంగనూరు, వెలుగొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతుల సాగునీటి కోసం కేఎల్ఐ కాలువ వెంబడి పాదయాత్ర నిర్వహించి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ఎన్నికలు ముగిసిన వెంబడే రుణమాఫీ కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెసోళ్లు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. 19న నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు అధిక మొత్తంలో ప్రజానీకం హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. తాను 9 ఏండ్లల్లోనే నాగర్‌కర్నూల్‌ను ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. పేదవాడికి సాయం చేయాలని ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. అందులో భాగంగానే యువతకు లైసెన్సులు, పేదవారికి పెళ్లిండ్లు, కోచింగ్ సెంటర్లు, ఐదు రూపాయలకే భోజనం వంటివి తన ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. ప్రధానం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో నియోజకవర్గంలోని ప్రతి గుంటలకు సాగునీరందించి బీడుభూములన్నీ సాగులోకి తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు సాయాన్ని పెంచడంతోపాటు ఆసరా పింఛన్లు కూడా పెంచుతామని, మహిళలకు భృతిగా రూ.3వేలు అందిస్తామని, రూ.400లకే సిలిండర్ అందజేస్తామన్నారు. అందుకే ప్రజలందరూ బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మర్రి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుర్మయ్య, సింగిల్ విండో చైర్మన్ బాలరాజుగౌడ్, పులేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మయ్య, రాములు, అల్లోజీ, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రావు, శ్రీశైలం, నాగిరెడ్డి ఉన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, నవంబర్ 15 : తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యం అని కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మితే మోసపోవడం గోసపడడం ఖాయమని చెప్పారు. బుధవారం వెల్దండ మండల నారాయణపూర్, చౌదర్‌పల్లి, రాఘాయిపల్లి, చెర్కూర్, బర్కత్‌పల్లి, గాన్‌గట్టుతండా, బైరాపూర్ గ్రామాల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌గా అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనని గెలిపించాలని కోరారు. అనంతరం చెర్కూర్ గేటు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోతెపల్లికి చెందిన ఉపసర్పంచ్ సైదయ్య, వార్డు సభ్యులు కుమ్మరి యాదయ్య, మార్కండేయ, కుమ్మరి సంఘం నాయకుడు అల్లాజీ, కొండల్, రాములు , బైరాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య, వార్డు సభ్యులు రాములు, రాములమ్మ, లక్ష్మణ్, శ్రీశైలం, బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, బైరవ యూత్, నవతరం యూత్ విక్రమ్, మల్లేశ్‌తోపాటు 300మంది యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మాడ్గుల మండలం పాత బ్రహ్మణపల్లికి చెందిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

# మరోమారు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- కొల్లాపూర్‌ను ప్రగతిపథంలో నడిపిస్తా
- ఐదుసార్లు అవకాశం ఇస్తే ఏం చేసారో జూపల్లిని నిలదీయండి
- కొల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి మండలాల్లో విస్తృత ప్రచారం



పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెంట్లవెల్లి/నవంబర్15 : కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశాను.. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అంతకు ముందు గంగమ్మ ఆలయం,పెద్దమ్మ(అమ్మమ్మ) ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు వీధులో కార్యకర్తలు,మండల ప్రజలు ఉత్సాహంగా.. నడువు నడువవే రామక్క...కలిసినడుం కట్టవే రామక్క అనే పాటకు ఎమ్మెల్యే బీరం ప్రజలతో కలిసి ఆడిపాడారు. అనంతరం బీరం మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు చేయలేని అభివృద్ధి పనులను అతి తక్కువ కాలంలో అభివృద్ధి చేసి చూపించానన్నారు. ఐదు సార్లు అవకాశం కల్పించినా ఏం చేశారో జూపల్లిని ప్రజలు నిలయదీయాలని సూచించారు. పంచాయతీరాజ్ ,పరిశ్రమల శాఖా మంత్రిగా ఉండి కొల్లాపూర్ నియోజకవర్గంలో పరిశ్రమలు కాదుగదా.. రోడ్లు కూడా నిర్మించలేక పోయారని మండిపడ్డారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేండ్లలో పెంట్లవెల్లిలో జూనియర్ కళాశాల మంజూరు, సబ్‌స్టేషన్ నిర్మాణం, రూ.10 కోట్లతో చౌట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా నిర్మాణం, ఎంగంపల్లితండా వాగుపై బ్రిడ్జి నిర్మాణం తోపాటుఅనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా మల్లేశ్వరంలో రూ.33కోట్లతో మినీ లిఫ్టు ఇరిగేషన్ పనులు ప్రారంభించుకున్నట్లు నేను మాటల మనిషిని కాదని, చెప్పిన ప్రతిదానికి చేసి చూపించినట్లు ప్రజలకు వివరించారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌గా అండగా నిలచి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం జటప్రోల్, గోప్లాపురం,శింగవరం గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, గౌరారం వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు రాజేశ్, సురేందర్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మతీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుల వేంకటేశ్వర్లు, విండో చైర్మన్ విజయరామారావు తదితరులు ఉన్నారు.

### సంజీవపూర్‌లో ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి, నవంబర్ 15 : తెలంగాణప్రజలు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని, మన పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సంజీవపుర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయన గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గౌరారం వెంకటరెడ్డి పార్టీ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు, పీఏసీసీఎస్ చైర్మన్ రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**SVS హాస్పిటల్** మహబూబ్‌నగర్

ప్రపంచ మధు మేహ దినోత్సవం - World Diabetes Day

ఉచిత మధు మేహ వైద్య శిబిరం - Free Diabetic Health Camp

16-11-2023 గురువారం, ఉ॥ 9.00 am నుండి సా॥ 4.00 pm, వరకు

SVS హాస్పిటల్‌లో ఉచిత మధు మేహ వైద్య శిబిరం ఏర్పాటు చేయబడినది. ఈ వైద్య శిబిరంలో మెడిసిన్, సర్జరీ, ఆర్థోపెడిక్స్, నెఫ్రోలజీ, న్యూరాలజీ మరియు కంటి వైద్య విభాగాల డాక్టర్లతో పాటు న్యూట్రిషన్ విభాగ స్పెషలిస్ట్ లు కూడా వైద్య సేవలకు, సలహాలకు, సూచనలకు అందుబాటులో ఉంటారు. ఉచిత డాక్టర్ సంప్రదింపులతో పాటు క్రింద తెలుపబడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును.

• FBS • PPBS • GRBS • ECG • Micro Albumin • Fundus Examination • Serum Creatinine

గమనిక : అవసరమున్న వారికి క్రింది పరీక్షలు తక్కువ రేటుకే చేయబడును.

| | | |
|---|---|---|
| Dopler (Single Limb) | ~~Rs.800/-~~ | Rs.400/- |
| Dopler (Both Limbs) | ~~Rs.1600/-~~ | Rs.800/- |
| Dexa Scan | ~~Rs.3000/-~~ | Rs.900/- |

వివరాలకు 7893888529 / 6303444232 నంబర్ల పై సంప్రదించగలరు.

Dept of General Medicine & Dept of Nutrition